## క్లుప్తంగా

### మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**ముత్తుకూరు :** స్వయం ఉపాధి ద్వారా పేద మహిళలు ఆర్థికంగా ఎదగాలని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జీజే రావు ఆకాంక్షించారు. అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన స్వయం సహాయక సంఘాలు, జీవనోపాధి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. ఫౌండేషన్ ద్వారా జరిగిన శిక్షణ తరగతుల్లో మహిళలు అనేక అంశాల్లో సమర్థవంతమైన శిక్షణ పొందారన్నారు. వారి ఉత్పత్తులు, మార్కెటింగ్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. జీవనోపాధి పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్న మహిళలను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. సీఓఓ సంజయ్‌కోతా, కార్పొరేట్ వ్యవహారాల ఇన్‌చార్జి జి.వేణుగోపాల్, గణేష్ శర్మ, రాజేష్‌రంజన్, గంగాసతీష్ పాల్గొన్నారు.

### సాగుకు ఢోకా లేదు

**మనుబోలు :** ఈ సీజన్‌కు సంబంధించి మండల పరిధిలో పంటల సాగుకు ఢోకా లేదని ఇరిగేషన్ ఏఈలు వేమారెడ్డి, ఠాగూర్ అన్నారు. మండలానికి ఇటీవలే సాగునీటిని విడుదల చేయడం, వర్షాల నేపథ్యంలో మండలంలోని పలు చెరువులను వారు మంగళవారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలతో సమావేశమై సాగునీటి విడుదల, వినియోగంపై చర్చించారు. ఇప్పటికే కండలేరు లోలెవల్ స్లూయిజ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పాటు రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కొలనకుదురు, కట్టువపల్లి, బద్దెవోలు, వెంకన్నపాళెం చెరువులు 80 శాతానికి పైగా నిండాయని తెలిపారు. మనుబోలు సప్లై చానల్ పూడికతీత పనులు పూర్తయ్యాయన్నారు. మనుబోలు, పిడూరు, మొగళ్ల చెరువులకు సాగునీరు విడుదల చేస్తామని వెల్లడించారు. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నేతలు మాట్లాడుతూ సాగునీటి విడుదలకు చర్యలు తీసుకున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి రైతులంతా రుణపడి ఉంటారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేతలు మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీందర్‌రెడ్డి, చల్లా నవకోటి, చలగల దయాకర్ పాల్గొన్నారు.

### భవిత కేంద్రాల పనితీరు భేష్

**ముత్తుకూరు :** భవిత కేంద్రాల పనితీరు సంతృప్తికరంగా ఉందని రాష్ట్ర అసిస్టెంట్ (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్) కోఆర్డినేటర్ కల్పన అన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్‌బాబుతో కలిసి ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భవిత కేంద్రంలోని దివ్యాంగుల పిల్లల సంఖ్య, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఏ మేరకు అందుతున్నాయనే అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కోరిన విధంగా స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీకి అవసరమైన పరికరాలు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యూపీస్కూల్ తరగతులను పరిశీలించారు. జెడ్పీ హైస్కూల్‌లో సీఎస్సార్ నిధులతో నిర్మించనున్న గది కోసం స్థలాన్ని పరిశీలించి, సంతృప్తి వెలిబుచ్చారు. ఎంఈఓ హేమసుందరరావు పాల్గొన్నారు.

### కమిటీలను ఏర్పాటు చేయండి

**కొడవలూరు :** నాడు– నేడు కింద నిధులు మంజూరైన అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లుల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి సూచించారు. మండలంలోని యల్లాయపాళెం మజరా రామాపురం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లుల కమిటీ కోసం మంగళవారం నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్టార్ పరిధిలోని పది కేంద్రాలకు నాడు–నేడు కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో పూర్తిస్థాయి మరమ్మతులు చేయడంతో పాటు మరుగుదొడ్లు తదితర వసతులు మెరుగు పరుచుకోవాలని చెప్పారు. అయితే ఈ పనులను తల్లుల కమిటీల ద్వారా చేపట్టాల్సి ఉందన్నారు. సమావేశంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ నాగదివ్యశ్రీ, మహిళా పోలీస్ సురేఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెడు అలవాట్లతో ప్రాణాలకే ముప్పు

**ముత్తుకూరు :** చెడు అలవాట్ల వల్ల ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుందని సెబ్ సీఐ బాలకృష్ణ హెచ్చరించారు. మండలంలోని ముసునూరువారిపాళెం జెడ్పీ హైస్కూల్‌లో మాదకద్రవ్యాల వినియోగంపై ఆయన విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెడు స్నేహాల వల్ల యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని సూచించారు. ఎటువంటి తప్పులు చేయబోమంటూ ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సెబ్ ఎస్సై మొగల్‌బాబు, హెచ్‌ఎం వెంకటరమణయ్య, మహిళా పోలీస్ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పూలేకు ఘన నివాళి




వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో..

**నెల్లూరు (దర్గామిట్ట):** మహాత్మ జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని పలువురు పేర్కొన్నారు. పూలే వర్ధంతిని నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

➡ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి పలువురు బీసీ నేతలతో కలిసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, నాగరాజ్‌గౌడ్, పడిగినేటి రామ్మోహన్ యాదవ్, క్లస్టర్ అధ్యక్షుడు బెజవాడ మేఘనాథ్‌సింగ్, హరిబాబుయాదవ్, నేతలు సునీల్ యాదవ్, మురళీయాదవ్, చంద్రమౌళి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, బాబ్జీ యాదవ్, వేలూరు గోపీ తదితరులు పాల్గొన్నారు.

➡ నగరంలోని కలెక్టరేట్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఏఓ షఫీమాలిక్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

**నెల్లూరు(మినీబైపాస్):** మినీబైపాస్ రోడ్డులోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వంశీధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యాకసిరి ఫణిరాజు, జిల్లా ఇన్‌చార్జి వెంకయ్యనాయుడు, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగరాల సురేష్, గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు(బారకాసు):** కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి కమిషనర్ వికాస్ మర్మత్ నివాళులర్పించారు. అదనపు కమిషనర్ శర్మద, ఎస్‌ఈ సంపత్‌కుమార్, మేనేజర్ ఇనాయతుల్లా, టీపీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు(వీఆర్సీసెంటర్):** మినీబైపాస్ రోడ్డులోని పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నేతలు హుస్సేన్‌బాషా, మోహన్, గణేష్‌బాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

➡ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నేతలు అనిల్, రమణయ్య, కృష్ణయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

➡ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య, నేతలు మురళి, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, చంద్ర, దయాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

➡ పూలే విగ్రహానికి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు చెంచయ్య, బ్రహ్మానాయక్, లోక్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

➡ నగరంలోని విద్యుత్ భవన్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజధర్మజ్ఞాని, ఎస్‌ఈ విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బెనర్జీ, జయకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్, ఏఈ ఉదయ్, బీసీ సంఘ నేత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ భవన్‌లో..



ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో..



కలెక్టరేట్లో..



కార్పొరేషన్ కార్యాలయంలో..



బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

# న్యాయమూర్తికి సత్కారం

**నెల్లూరు (లీగల్):** పదోన్నతిపై విజయవాడ ఆరో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా వెళ్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాయిరామ్‌కు వీడ్కోలు సభను నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సత్యవాణి హాజరయ్యారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరించారు. బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యవాణి

# తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలి

**నెల్లూరు(బారకాసు):** తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయడంతో పాటు ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్లను తప్పక ఏర్పాటు చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మద్రాస్ బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, గాంధీబొమ్మ, చిన్నబజార్ పండ్ల మార్కెట్ తదితర ప్రాంతాల్లో చేపట్టిన చెత్త సేకరణ పనులను మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. వ్యర్థాలను కాలువల్లో వేయొద్దని కోరారు. దుకాణాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే నిర్వాహకులకు జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ట్రెయినీ కలెక్టర్ సంజనా సిన్హా, ఎంహెచ్‌ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న వికాస్ మర్మత్

**అర్హులను ఓటర్లుగా చేర్పించండి**

నగరపాలక సంస్థ పరిధిలో అర్హులను ఓటరు జాబితాలో చేర్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో ఎన్నికల విభాగాధికారులు, సూపర్‌వైజర్లు, ఎలక్షన్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని అన్ని సచివాలయాల్లో అర్హులైన ఓటర్ల నుంచి ఫారాలను డిసెంబర్ తొమ్మిది వరకు సేకరించాలని సూచించారు. డబుల్ ఎంట్రీల్లేకుండా ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు. ఏఈఆర్వో దేవీకుమారి, నిర్మలానందబాబా, శ్రీనివాసులు, దశయ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# చేసిన మేలును వివరిద్దాం

**నెల్లూరు(బారకాసు):** ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. డివిజన్లో మంగళవారం నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు మంచి చేస్తున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. టీపీఆర్వో ప్రసాద్, పాతపాటి పుల్లారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు రూరల్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పాలన సాధ్యమని పార్టీ నెల్లూరు రూరల్ మండల జేసీఎస్ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండలంలోని వెల్లంటిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ రూరల్ మండల కన్వీనర్ రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు.




మాట్లాడుతున్న గౌరి

**నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట):** ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నగరంలోని నాలుగు డివిజన్లలో కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడో డివిజన్లోని వెంగళ్‌రెడ్డినగర్ సచివాలయ పరిధిలో కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని.. పదో డివిజన్ కోదండరామాపురం సచివాలయ పరిధిలో కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్‌కుమార్.. 39వ డివిజన్ రాజాగారివీధి పరిధిలో జేసీఎస్ కన్వీనర్ వేలూరు మహేష్.. 50వ డివిజన్లోని టెంకాయల వీధిలో గల సచివాలయాల పరిధిలో కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరిపారు.



వెల్లంటిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ




మాట్లాడుతున్న జయలక్ష్మి

### బైక్ చోరీ

**నెల్లూరు(క్రైమ్):** బైక్ చోరీకి గురైన ఘటనపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. నార్తుమోపూరుకు చెందిన శ్రీనివాసులు తన తల్లికి చికిత్స చేయించేందుకు గానూ బృందావనంలోని ఓ కంటి ఆస్పత్రికి ఈ నెల 25న వచ్చారు. తన గ్లామర్ బైక్‌ను అక్కడ నిలిపి హాస్పిటల్‌కు వెళ్లారు. అనంతరం తిరిగొచ్చేసరికి బైక్ అదృశ్యమైంది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ఉలవపాడులో 'జగనన్నకు చెబుదాం' నేడు

**నెల్లూరు(పొగతోట):** జిల్లాలోని ఉలవపాడులో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నామని జెడ్పీ సీఈఓ చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఎన్జీడీ ఆర్యవైశ్య కల్యాణ మండప ఆవరణలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని చెప్పారు. అర్జీలను కలెక్టర్ హరినారాయణన్, జేసీ కూర్మనాథ్ స్వీకరించనున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కొరుటూరులో సబ్‌స్టేషన్ ప్రారంభం



**ఇందుకూరుపేట :** మండలంలోని కొరుటూరులో రూ.38.98 కోట్లతో నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, సచివాలయ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ ఈఈ బలరామమూర్తి మాట్లాడుతూ కొరుటూరులోని విద్యుత్ ఉప కేంద్రం వల్ల ఇందుకూరుపేట, టీపీగూడూరు మండలాలకు సంబంధించి కొత్తూరు, ఇందుకూరుపేట, నరసాపురం, కోడూరు, సౌత్ ఆములూరు, పొట్లపూడి, జగదేవిపేట, లేబూరు, కొమరిక, గంగపట్నం వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ లభించడంతో లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

### 'ఆడుదాం.. ఆంధ్రా'ను విజయవంతం చేద్దాం

**నెల్లూరు రూరల్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం .. ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు వచ్చే నెల 13లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడు వరకు పోటీలను నిర్వహించనున్నారని వెల్లడించారు. నియోజకవర్గ క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటాలని కాంక్షించారు.

### వివాహిత అదృశ్యం

**నెల్లూరు(క్రైమ్):** వివాహిత అదృశ్యమైన ఘటనపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. గాంధీగిరిజన కాలనీకి చెందిన ఓ మహిళకు సుభాష్‌కుమార్‌తో ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. అనంతరం భర్తతో కలిసి తన తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు. ఈ తరుణంలో ఈ నెల 25న ఇంటి నుంచి ఆమె అదృశ్యమయ్యారు. ఈ మేరకు పోలీసులకు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు.

## పోలూరి శతజయంతి ఉత్సవాలు ప్రారంభం



**నెల్లూరు(బృందావనం):** విజయమహల్ గేట్ సమీపంలోని ఆంధ్ర సభ గీతా మందిరంలో కవి, పండితుడు పోలూరి హనుమజ్జానకీ రామశర్మ శతజయంతి ఉత్సవాలను పద్యకళాపరిషత్, నెల్లూరు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మెట్టు రామచంద్రప్రసాద్, ఉపన్యాసకుడు కోట రాజశేఖర్‌శర్మ, వేదం రాధాకృష్ణమూర్తి, నలుబోలు బలరామయ్యనాయుడు, సీవీఎస్కే మూర్తి, గోవిందరాజు సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో 'కేకేఆర్స్' ప్రతిభ

**నెల్లూరు (టౌన్):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో కేకేఆర్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారని స్కూల్ డైరెక్టర్ ప్రసాద్‌రావు పేర్కొన్నారు. నగరంలోని దిశ పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఏఎస్పీ ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడారు. సాఫ్ట్ టెన్నిస్ సబ్ జూనియర్స్ సింగిల్స్ పోటీల్లో సుధన్‌రవినందన్ తృతీయ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. యోగాలో సంతోష్ ద్వితీయ.. అండర్ – 14 స్విమ్మింగ్ పోటీల్లో అక్షణ ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. డీస్ సత్యరామ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి అభినందన

## త్రైత సిద్ధాంతంపై ప్రచారం

**నెల్లూరు(బృందావనం):** నగరంలోని సుజాతమ్మ కాలనీలో ప్రచార కార్యక్రమాన్ని త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నగరాధ్యక్షుడు సురమౌళి, ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు రత్నం, రామయ్య, వెంకటేశ్వర్లు, రఘురామయ్య, నారాయణమ్మ, ప్రసాద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామికి విశేష పూజలు

**నెల్లూరు(బృందావనం):** వేదాయపాళెంలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో మండల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. విశేష పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా వెంకటబాలకృష్ణ, పద్మావతి, బాలచరిత్, మమత, నాగరాజు, శిరీష, కాలగంధ సుధాకర్, హైమావతి, పెంచలయ్య, మహేశ్వరి, కుమార్‌రెడ్డి ఉమా దంపతులు వ్యవహరించారు.



## భక్తిశ్రద్ధలతో కాత్యాయని వ్రతం



**నెల్లూరు(బృందావనం):** నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కాత్యాయని వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను దేవస్థాన ప్రధానార్చకుడు రఘురామ్మూర్తి, అవ్వారి వెంకటరామకృష్ణశర్మ ఆధ్వర్యంలో జరిపారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గూడం శెట్టి దొరబాబు, మల్లు రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల రౌండ్ టేబుల్ సమావేశం

**నెల్లూరు(మినీబైపాస్):** చేనేతల రౌండ్ టేబుల్ సమావేశాన్ని హరనాథపురంలోని రాధే గెస్ట్ ఇన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ మాట్లాడారు. చేనేత విజయభేరిని జిల్లాలో త్వరలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కోస్తాంధ్ర పద్మశాలి సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు, రాయలసీమ ప్రాంత అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ రాధాకృష్ణయ్య, డాక్టర్ మారం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు కంటి ఆపరేషన్లు

**నెల్లూరు సిటీ:** నగరంలో 16 మంది పేదలకు నేత్ర ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించారు. బెజవాడ సుబ్బలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని జయభారత్ హాస్పిటల్‌కు రూ.1.5 లక్షల విరాళాన్ని కుటుంబసభ్యులు మంగళవారం అందజేశారు. ఈ క్రమంలో ఈ మొత్తంతో ఆపరేషన్లు చేసి మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు.



## ఐఆర్డీఏ ద్వారానే రీడింగ్ తీయాలి

**నెల్లూరు(వీఆర్సీసెంటర్):** విద్యుత్ మీటర్ రీడింగ్‌ను ఐఆర్డీఏ ద్వారా తీసి వినియోగదారులకు బిల్లులను సకాలంలో అందజేయాలని కిసాన్‌నగర్ సెక్షన్ ఏఈ విజయ్‌కుమార్ ఆదేశించారు. వెంకటేశ్వరపురంలోని ఇండోర్ సబ్‌స్టేషన్లో విద్యుత్ సిబ్బంది, రీడర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిల్లుల రీడింగ్‌ను ప్రతి నెలా ఆరులోపు తీసి.. వివరాలను అధికారులకు అందజేయాలని ఆదేశించారు. ఇంటి లోపల ఉన్న మీటర్లను గుర్తించి వెంటనే బయట ఏర్పాటు చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని చెప్పారు.